

యువతుల రింగ్ డ్యాన్స్

# అమరజీవి.. అక్కినేని!

**నేను చూసిన తొలి నటుడు అక్కినేని - సుప్రీంకోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్**

**8 మందికి అక్కినేని అంతర్జాతీయ పురస్కారాలు - ఏలూరులో వైభవంగా సమావేశం**

ఏలూరుసిటీ : చరిత్ర కంఠస్థం చేసిన వారికంటే.. చరిత్ర సృష్టించినవారే మేధావి.. ఆ ఘనత సినీనటుడు అక్కినేనికే దక్కుతుంది... చదువుకోకపోయినా చదువుకుమించిన జ్ఞానం ఆయనలో ఉంది. ప్రపంచ చరిత్రలోనే అటువంటి మేధావి ఎవరూ లేరంటే అతిశయోక్తికాదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ అన్నారు. ఏలూరు శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన నటసామ్రాట్ డాక్టర్ అక్కినేని 4వ అంతర్జాతీయ పురస్కారాల సభలో ఆయన మాట్లాడారు. అక్కి నేనితో తనకు ఉన్న అనుబంధం విడదీయరానిదన్నారు. నా జీవితంలో మొట్టమొదటిసారిగా చూసిన నటుడు అక్కినేని నాగేశ్వరరావు అన్నారు. ఇల్లరికం సినిమా మా ఊరైన మచిలీ పట్నంలో వంద రోజులు ఆడితే అక్కినేని శతదినోత్సవ వేడుకలకు రాగా ఏడేళ్ళ వయసులో నేను అక్కినేనిని చూడడా నికి వెళ్లానన్నారు. ఆ తర్వాత 1998-99 ప్రాంతాల్లో ఒకే వేదికపై ఇద్దరు ఆశీనులయ్యామన్నారు.ఆ తర్వాత నుంచి పరిచయం పెరిగిందన్నారు.అక్కినేనిని గుర్తించుకోవడానికి అమెరికావాసులు అక్కినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్కినేని జీవిత సాఫల్య పురస్కారంతో పాటు వివిధ రంగాల్లో నిష్ణాతులకు అవార్డులిచ్చి సత్కరించడం అభినందనీ యమన్నారు. అక్కినేని కుమార్తె నాగ సుశీల మాట్లాడుతూ నా తండ్రి అక్కినేని నేర్పిన బాటలోనే తా ము నడుస్తున్నామన్నారు.ఆయన కుమా ర్తెగా జన్మించడం ఆ దేవుడిచ్చిన వరమన్నారు. దర్శకుడు విశ్వనాథ్ మాట్లాడుతూ నేను దర్శకుడిగా ఎదగడానికి అక్కినేనే కారణమన్నారు. శబ్దగ్రా హకుడిగా పనిచేసే సమయంలోనే నువ్వు దర్శకుడిగా చేయ గలవు అని భరోసా ఇచ్చి దర్శకుడిగా అవకాశం ఇచ్చారన్నారు. ఆయన రుణం తీర్చు కోలేనన్నారు. అక్కినేని పేరుపై సన్మానం అందుకోవడం దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నానన్నారు. నటుడు గొల్లపూడి మారుతీరావు మాట్లాడు తూ అక్కినేని పురస్కారాన్ని అందజేశారు.అక్కినేని నేను కలిసి 18 చిత్రాల వరకు నటించా మన్నారు. నైతిక విలువలు, క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించ వచ్చునని ఎప్పుడూ అక్కినేని నాతో చెప్పేవారన్నారు. అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన మహా నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరున 2014 నుంచి అంత ర్జాతీయ పురస్కారాలను వివిధ రంగాల్లో నిష్ణాతులైనవారికి అందజేస్తున్నామన్నారు.తొలిసారి 2014లో అక్కినేని పుట్టిన ప్రాంతంలో, రెండవసారి 2015లో అక్కినేని పరమపదించిన హైదరాబాద్‌లో, మూడవసారి 2016 లో అక్కినేని నటజీవితం ప్రారంభించిన చెన్నైలో, ఈ ఏడాది అక్కినేని సతీమణి సొంత ప్రాంతమైన ఏలూరులో పురస్కారాలను అందజేస్తున్నా మన్నా రు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమి ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ అక్కినేని మానవతవాది అన్నారు. మాజీ కేంద్ర మంత్రి కావూరు సాం బశివరావు మాట్లాడుతూ గ్రామ ప్రాంతం నుంచి వచ్చినా పట్టుదల, స్వయంకృషితో అక్కినేని ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. జడ్పీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి వచ్చిన పట్టుదల, కృషితో అక్కినేని పేరుప్రఖ్యాతలు సాధించారన్నారు.జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ అక్కినేని గొప్ప వ్యక్తిగా పేర్కొన్నారు.ఏపీ చలనచిత్రాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అంబికా కృష్ణ మాట్లా డుతూ అక్కినేని మహామనిషి అన్నారు. ప్రభుత్వ విప్ చింతమనేని మాట్లాడుతూ అక్కినేని పేరుపై అంతర్జాతీయ పురస్కారాలు సభ ఏలూరులో జరగడం ఆనందంగా ఉంద న్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి మాట్లాడుతూ అక్కినేని జీవితం అందరికీ ఆదర్శమన్నారు. జీవితంలో ఎంతపైకి ఎదిగినా నిరంతరం కష్టపడే మనస్తత్వం ఆయనలో ఉందన్నారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ అక్కినేని చేతులమీదుగా ఎన్నోసార్లు అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు. హైకోర్టు న్యాయమూర్తి విజయలక్ష్మి మాట్లాడుతూ అక్కినేని పేరుపై అవార్డులు అందించడం అభినందనీయమన్నారు.



అంబికా రింగ్ డ్యాన్స్




అక్కినేని అంతర్జాతీయ పురస్కార సభలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు జడ్జి జాస్తి చలమేశ్వర్, చిత్రంలో అక్కినేని కుమార్తె సుశీల తదితరులు

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాకవి వంగపండు ప్రసాదరావు ప్రదర్శించిన జానపద గీతాలు అందరినీ అలరించాయి. పల్లెపాటలను సుమధురంగా ఆయన జానపద కళారూపంలో ఆలపించారు. తణుకు ప్రాంతానికి చెందిన ప్రముఖ నర్తకి అంబికా బృందం స్వాగత నృత్యంతో పాటు మాతుజేసలాం వందేమాతరం అనే దేశభక్తి గీతాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రదర్శించిన రింగ్ నృత్యం అందరినీ అలరించింది.



ఉషా బాలకృష్ణారావుకు సన్మానం

## 8 మందికి అక్కినేని పురస్కారాలు...

దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత, కళాతపస్వి కె.విశ్వనాథ్, నటుడు గొల్లపూడి మారుతీరావు, ప్రజాకవి వంగపండు ప్రసాద రావు, ఉషాగ్రూప్ అధినేత ఉషాబాలకృష్ణారావు, ప్రజావైద్యుడు గూడూరి సతీష్, ఎం.మనోహరరెడ్డి, షాకీర్ అహ్మద్, కుమారి కెప్టెన్ అన్నే దివ్య, గీతం విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు ఎంబిబిఎస్ మూర్తి తరపున గంగాధరరావులను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఏలూరు నగర కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కరాటం రాంబాబు, మాగంటి రాంజీ, తదితరులు పాల్గొన్నారు.



వంగపండు ఆటాపాటా



అక్కినేని పురస్కారంతో దర్శకుడు విశ్వనాథ్‌కు సన్మానం

